ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
మంగళవారం, ఆగస్టు 11, 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

### ప్రధానిగా మన్మోహన్‌ను చరిత్ర తప్పకుండా

## గుర్తుంచుకుంటుంది



**న్యూఢిల్లీ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అత్యంత ప్రతిభావంతుడైన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను చరిత్ర తప్పకుండా గుర్తుం చుకుంటుందని కొనియాడారు. బొగ్గు బ్లాకుల కేటాయింపునకు సంబంధించిన కుంభకోణం కేసులో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. దీన్నొక చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు ప్రముఖ ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడిపై సుదీర్ఘకాలంగా సాగుతున్న రాజకీయ కక్ష సాధింపునకు ముగింపు పలికిందని అన్నారు. బొగ్గు బ్లాకుల కేటాయింపు కేసులో మన్మోహన్‌కు సుప్రీంకోర్టు క్లీన్‌చీట్ ఇచ్చాక తొలిసారి సోనియా స్పందించారు. ఓ జాతీయ వార్తాపత్రికలో ఈ మేరకు వ్యాసం రాశారు."బొగ్గు బ్లాకుల కేటాయింపునకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వ్యక్తిగత నిజాయితీ, జవాబుదారీతనం విషయంలో మన్మోహన్ సింగ్‌కున్న పేరును నిలబెట్టింది. మన్మోహన్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రచారం అధికార యంత్రాంగంలోని కొన్ని వర్గాలు, మీడియా, న్యాయవ్యవస్థ, పౌర సమాజం, రాజకీయ ప్రత్యర్థులు (ఆర్ఎస్ఎస్, బీజేపీ) కలిసి చేసిన సమన్వయ ప్రయత్నంతో నడిచింది. బొగ్గు బ్లాకుల కేటాయింపు కేసులో 2026 జులై 29 నాటి సుప్రీంకోర్టు తీర్పు దేశ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టం. సమకాలీన రాజకీయాల్లో మన్మోహన్ సింగ్ రాజనీతిజ్ఞత కొరవడింది.

### పేద పిల్లల కలలకు చిరునామాగా..

# యంగ్ ఇండియా స్కూల్స్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్, ఆగస్టు 11:** తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నా యని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేది కగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతు లతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నా యని సీఎం వెల్లడించారు.సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్..'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుది ద్దుకు ంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాల కులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరు నామాగా. తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా...అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చ బోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

### ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు

# మెట్రో పనులు

- ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ
- భూసేకరణను నిలిపిస్తూ గతేడాది జనవరిలో స్టే
- స్టేను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు




**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ప్రజారవాణాకు సంబంధించి మరో కీలక ప్రాజెక్టు పనులు కొనసాగనున్నాయి. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో పనులకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మెట్రోలైన్ పరిధిలో భూసేకరణను నిలిపిస్తూ గతేడాది జనవరిలో ఇచ్చిన స్టేను ఎత్తివేస్తూ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే భూసేకరణ ప్రక్రియ, పునరావాసం, పునర్నిర్మాణం పథకం అమలు, విధివిధానాల ను తుది విచారణలో తేలుస్తామని పేర్కొంది. ఈ ప్రాజెక్ట్ భూసేకరణ ప్రక్రియలో భాగంగా కేవలం ఒక వైపే ఎక్కువగా భూమిని సేకరించడాన్ని సవాలు చేస్తూ మహమ్మద్ అబ్దుల్ రహూఫ్ మరో ఏడుగురు గతంలో హైకోర్టులో పిటిషన్ వేశారు. భూసేకరణలో వివక్ష : భూసేకరణపై దాఖలైన పిటిషన్?పై విచారించిన సింగిల్ జడ్జి జనవరిలో స్టే ఇవ్వగా దాన్ని ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వం మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ విచారణ చేపట్టారు. రెండు, మూడు తరాలుగా వ్యాపారాలు చేస్తున్న వారిపై తీవ్ర ప్రభావం పడుతుందని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కుడివైపు 10 నుంచి 12, ఎడమవైపు 20 నుంచి 30 అడుగులు భూసేకరణ చేపట్టడం వివక్ష చూపడమేనన్నారు. 30 శాతం మంది వ్యాపారాలు ఎడమ వైపునే ఉన్నాయని ధర్మాసనానికి తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల్లో

# ఈడీ తనిఖీలు




హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ఈడీ మరోసారి తనిఖీలు చేపట్టింది. వెల్ఫేర్ బిల్డింగ్స్ అండ్ ఎస్టేట్స్ సంస్థ అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ గుర్తించింది. విశాఖ, హైదరాబాద్‌లోని ఐదు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. దాదాపు రూ.2,000 కోట్ల భారీ అక్రమాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ సోదాల్లో భాగంగా ఈడీ అధికారులు రూ.1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లతో పాటు 182 బ్యాంకు ఖాతాలను, పలు కీలక పత్రాలను జప్తు చేశారు.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి పతనం తప్పదు

- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 100 సీట్లు మించి బీజేపీకి రావు
- సిపిఐ జన చైతన్య ప్రచార యాత్రలో జిల్లా కార్యదర్శి బి విజయ సారధి
- బ్రాహ్మణ కొత్తపల్లి నెల్లికుదురు కాచికల్ రామన్నగూడెం నైనాల పార్వతమ్మ గూడెం కొనసాగిన ప్రచార యాత్ర





**నెల్లికుదురు :** వచ్చే ఎన్నికల్లో బిజెపి పతనం అవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నాడు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఆగస్టు 6న ప్రారంభమైన సిపిఐ ప్రజా చైతన్య ప్రచార యాత్ర నెల్లికుదురు మండలంలో బ్రా హ్మణ కొత్తపల్లి గ్రామంలో అమరజీవి కొండపల్లి గోపాల్ రావు స్తూపం వద్ద నుండి ప్రారంభిం చారు. ఈ ప్రచార యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కేంద్ర బిజెపి సర్కార్ ప్రధాని మోడీ ప్రభుత్వానికి 100 సీట్లు మించి రావని జోస్యం చెప్పారు. ఇప్పుడే ఆంధ్రప్రదేశ్ బీహార్ లపై ఆధారపడి ఉన్న బిజెపి సర్కార్ వచ్చే ఎన్నికల్లో ఇక పతనం తప్పదు అన్నారు నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనలో మతాలు కులాలు విభజించి పరిపాలన సాగించాడన్నారు దేశంలో మోడీ పాలన గాడి తప్పిందన్నారు అమెరికాకే వత్తాసు పలుకుతూ సామ్రాజ్యవాద పెత్తనం చేస్తున్నాడన్నారు.

### పచ్చని అడవుల్లో సరికొత్త అధ్యాయం..

# నెత్తుటి మరకలు చెరిగి.

- కర్రెగుట్టల్లో రెపరెపలాడిన త్రివర్ణం!



**ములుగు జిల్లా:** కర్రెగుట్టల్లో చరిత్రాత్మక అడుగు పడింది.. ప్రకృ తి అందాలకు ఆలవాలం.. తెలంగాణ రాష్ట్రం లోనే అత్యంత ఎత్తైన కొండలు కలిగిన కర్రెగుట్టలపైకి చేరుకున్న రాష్ట్ర డీజీపీ జు.ు ఆనంద్ ఈ గుట్టలకు ప్రశాంతత లభించిందని పరవశించి పోయారు. నిత్యం రక్తం పారిన చోట.. తుపాకులు గర్జించిన బాటలో శాంతి కపోతాలను గాలిలోకి ఎగురవేసి ఇది చరిత్రలో నిలిచిపోయే రోజని ప్రకటించారుతెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దు అడవుల్లో మావోయిస్టు కార్యకలాపాలకు ఒకప్పుడు కీలక స్థావరంగా, అత్యంత సున్నితమైన ప్రాంతంగా పేరొందిన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్టల్లో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ పర్యటించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొట్ట మొదటిసారి ప్రభుత్వ అధికారుల బృందం అధికారికంగా కర్రెగుట్టలపైకి రావడం ఇదే తొలిసారి అని డీజీపీ పేర్కొన్నారు. కర్రెగుట్టల్లో డీజీపీ పర్యటన సాహస యాత్రల సాగింది. పర్వతారోహణంలో తెలంగాణలో ఎత్తైన కొండ డోలిగుట్ట.. 964 మీటర్ల ఎత్తులో ఉన్న డోలిగుట్ట కర్రెగుట్టల్లో ఒక భాగం.

### కొలంబియా భూకంపం..

# 132కి చేరిన మరణాలు



**హైదరాబాద్ :** కొలంబియాలో నిన్న భారీ భూకంపం సంభవించి పెను విషాదాన్ని మిగిల్చింది. రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో సంభవించిన ఈ శక్తిమంతమైన భూకంపం ధాటికి ఇప్పటివరకు 132 మంది మరణించగా, వందల మంది గాయపడ్డారు. ఈ శతాబ్దంలో దేశంలో ఇదే అత్యంత తీవ్రమైన భూకంపమని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.చోకో డిపార్ట్‌మెంట్‌లోని శాన్ జోస్ డెల్ పల్మార్ సమీపంలో సుమారు 100 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూప్రకంపనల ధాటికి పెరీరా, కాలీ, మణిజాలెస్ వంటి నగరాల్లో భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. మణిజాలెస్‌లోని ఓ చర్చి టవర్ కూలిపోతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రకంపనలు రాగానే ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ విపత్తు నేపథ్యంలో దేశాధ్యక్షుడు అబెర్లార్డో డి లా ఎస్ప్రియెల్లా దేశవ్యాప్తంగా నేషనల్ ఎమర్జెన్సీని ప్రకటి ంచారు. భూకంపం వల్ల 1,500కు పైగా ఇళ్లు దెబ్బతినగా, 61 భవనాలు పూర్తిగా నేలమట్టమ య్యాయని అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహా యక బృందాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో ఆరు నెలల చిన్నారిని సురక్షితంగా కాపాడారు. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో కొలంబియా ఉండటమే భూకంప తీవ్రతకు కారణమని నిపుణులు చెబుతున్నారు.

# నోటిఫికేషన్ వచ్చి ఏడాది.. నియామకం ఎక్కడ?

- బోయకొండ పాలకమండలిపై కొనసాగుతున్న సస్పెన్స్..!
- ఏడాది గడిచినా కొలిక్కిరాని నియామకం.. పాలకమండలి కోసం భక్తుల ఎదురుచూపులు

**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 11**

ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయానికి పాలకమండలి నియామకం ఎప్పుడన్నది ప్రశ్నార్థకంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా.. ఆలయ ధర్మకర్తల మండలి నియామకంపై మాత్రం స్పష్టత లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. పాలకమండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసి ఏడాది దాటినా ఇప్పటివరకు నియామక ప్రక్రియ ముందుకు సాగకపోవడంపై భక్తులు, స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**నోటిఫికేషన్ ఇచ్చి.. నిద్రపోతున్నారా?**

బోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులు స్వీకరించినా.. తదుపరి చర్యలు చేపట్టకపోవడంతో దరఖాస్తుదారుల్లోనూ నిరాశ నెలకొంది. ధర్మకర్తలుగా సేవలందించేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నా నియామక ప్రక్రియను మాత్రం సాగదీస్తుండటంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**అభివృద్ధికి పాలకమండలి అవసరం**

బోయకొండకు ప్రతిరోజూ వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ముఖ్యంగా పర్వదినాలు, జాతర సమయాల్లో భక్తుల రద్దీ మరింత పెరుగుతోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న క్షేత్రానికి పాలకమండలి లేకపోవడం ఆలయ అభివృద్ధిపై ప్రభావం చూపుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ పరిధిలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, భక్తుల సౌకర్యాలు, రద్దీ నియంత్రణ వంటి అంశాలపై పాలకమండలి చొరవ అవసరమని భక్తులు చెబుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఉన్నా..**

ప్రస్తుతం దేవస్థానం అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో కొనసాగుతున్నప్పటికీ.. ప్రజల భాగస్వామ్యంతో ఆలయ అభివృద్ధికి పాలకమండలి కీలకమని స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో పాలకమండలి ద్వారా చేపట్టిన పలు కార్యక్రమాలు, అభివృద్ధి పనులు కొనసాగించేందుకు కూడా శాశ్వత నిర్ణయ వ్యవస్థ అవసరమని అంటున్నారు.

**ఇకనైనా మోక్షం కల్పిస్తారా..?**

నోటిఫికేషన్ జారీ చేసి ఏడాది దాటిన నేపథ్యంలో ప్రభుత్వం ఇకనైనా పాలకమండలి నియామకంపై నిర్ణయం తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ జాప్యాలకు తావులేకుండా అర్హత కలిగిన వారితో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసి బోయకొండ క్షేత్ర అభివృద్ధికి బాటలు వేయాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం నిర్ణయం ఎప్పుడు తీసుకుంటుందో.. బోయకొండకు 'పాలక' గ్రహణం ఎప్పుడు వీడుతుందో వేచి చూడాల్సిందే.





# మరిపెడ పోలీస్ స్టేషన్లో ప్రమాదం...

- సీలింగ్ పెచ్చులు ఊడిపడి ఏఎస్ఐ కి గాయాలు...








**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 11(ప్రజా వాణి)** మహబూబాబాద్ జిల్లా,మరిపెడ పోలీస్ స్టేషన్లో ప్రమాదం జరిగింది.శిథిలావస్థకు చేరిన భవనంలో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్సై శ్రీనివాసరావుపై సీలింగ్ పెచ్చులు ఊడిపడి గాయాలయ్యాయి.గాయపడిన ఆయన భుజానికి దెబ్బతగలడంతో వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# బోయకొండ లో గో సంరక్షణకు రూ.1,00,001 విరాళం

**మన ప్రజావాణి చౌడేపల్లి: ఆగష్టు 11**

అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగువపల్లి గ్రామంలో కొలువైన ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి బెంగళూరుకు చెందిన బాలాజీ హోమ్స్ భాగస్వాములు భారీ విరాళం అందించారు.బాలాజీ హోమ్స్ భాగస్వాములు ఎన్. రవీంద్ర రెడ్డి, ఏ. నరసింహులు నాయుడు, ఏ. సుధాకర్ నాయుడు, ఎం. శ్రీనివాసులు, కె. శరవణ కుమార్‌లు కలిసి రూ.1,00,001 విరాళాన్ని దేవస్థానానికి అందజేశారు. గో సంరక్షణకు తమ వంతు సహకారం అందించడంపై దేవస్థాన అధికారులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా దేవస్థాన ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె. ఏకాంబరం దాతలకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. గో సంరక్షణకు భక్తులు, దాతలు మరింతగా సహకరించాలని దేవస్థాన అధికారులు కోరారు.



# హైదరాబాద్‌లో ప్రతి ముగ్గురిలో ఒకరి ఓటు గల్లంతు!



**హైదరాబాద్:** రాజధాని నగరంలో ఓటర్ల సంఖ్యకు భారీగా కోత పడింది. ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ గడువు సోమవారంతో పూర్తైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల ఎన్నికల అధికారులు గణాంకాలను విడుదల చేశారు. వీటి ప్రకారం మూడు జిల్లాల పరిధిలోని 28 నియోజకవర్గాల్లో 1.14 కోట్ల మంది ఓటర్లు ఉండగా నేడు ఆ సంఖ్య 71 లక్షలకు తగ్గింది.వీరిలో అనేక మంది రెండు, మూడు నియోజకవర్గాల్లో ఓటర్లుగా ఉండటం, చనిపోవడం, చిరునామా మారడం వంటి కారణాలతో ఓ మోస్తరుగా ఓట్లు రద్దయ్యాయి. అయితే ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగివ్వని నేపథ్యంతో అధికారులు లక్షల మంది ఓటరు గుర్తింపు కార్డులను రద్దు కేటగిరీలో చేర్చారు.ఓటర్ల వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో : ప్రతి ముగ్గురిలో ఒకరి కంటే ఎక్కువ మంది ఓట్లు గల్లంతవుతున్నాయి. దీనిలో పౌరుల నిర్లక్ష్యమూ స్పష్టంగా కనిపిస్తోంది. అనేక మంది ఓటర్లు వారికి అందిన ఎన్యూమరేషన్ ఫారాలను అధికారులకు తిరిగివ్వలేదు. ఆగస్టు 17న ఓటరు జాబితా ముసాయిదాను వెల్లడించనున్నారు. ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో సరి చూసుకోవచ్చు.సెప్టెంబరు 16లోపు బదులివ్వొచ్చు : రెవెన్యూ అధికారి కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీసులు, వార్డు ఆఫీసుల నోటీసు బోర్డుల్లో అతికించే జాబితాలోనూ ఓటర్ల పేర్లను చేక్ చేసుకోవచ్చు. అదే రోజు నుంచి పేర్లలోని దోషాలు, మ్యాపింగ్ జరగని ఓటర్లకు నోటీసుల జారీ మొదలవుతుంది. సెప్టెంబరు 16లోపు ఓటర్లు ఆ నోటీసులకు సమాధానమివ్వాలి. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదేని ఓ కార్డుతో నోటీసుకు జవాబివ్వొచ్చు. చివరగా అధికారులు అక్టోబరు 19న తుది ఓటరు జాబితాను వెల్లడిస్తారు.ఓటర్లుగా 57 శాతమే : నగరానికి సంబంధించి మూడు జిల్లాల పరిధిలో 1.23 కోట్ల జనాభా ఉంది. ప్రస్తుతం లెక్కతేలిన ఓటర్లు 71 లక్షలు ఉన్నారు. అంటే జనాభాలో 57 శాతం మంది ఓటర్లుగా ఉన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో సుమారుగా 90 శాతం మంది ఓటర్లుగా ఉండటం గమనార్హం.మళ్లీ నమోదు చేసుకోవాల్సిందే : ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన రోజు నుంచే కొత్త ఓటర్ల నమోదు మొదలవుతుంది. ఫారం-6లో వివరాలు నింపడంతో పాటు మరెక్కడా ఓటరుగా నమోదు కాలేదనే డిఎన్యూమరేషన్ ఫారాలను తిరిగిచ్చిన వారి ఓట్లు ముసాయిదాలో ఉంటాయని, తిరిగివ్వని వారి ఓట్లు రద్దయినట్లే అని అధికారులు చెబుతున్నారు. అయితే సుమారు 20 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు ఇళ్లకు అందలేదు. ఓటరు సర్వే జరగుతున్న క్రమంలోనే బీఎల్?వోలు 100 శాతం ఎన్యూమరేషన్? పత్రాలను పంపిణీ చేసినట్లు ఆన్?లైన్?లో రికార్డు చేశారు. కాగా ప్రతి నియోజకవర్గంలోనూ వేల మందికి ఎన్యూమరేషన్? పత్రాలు అందలేదు. ఇదేంటని అడిగితే, 'మీ పత్రాలు కనిపించడం లేదు. ఆన్‌లైన్‌లో వివరాలు నక్లరేషన్‌పై సంతకం చేసి ఇవ్వాల్సి ఉంటుంది.నగరంలో సగం మంది వారే : హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాలకు 10 చోట్ల 40 శాతానికిపైగా ఓట్లు గల్లంతు కానున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఎనిమిదిలో మూడింట 40 శాతానికి పైగా ఓట్లు రద్దయ్యాయి. సంఖ్యాపరంగా చూసుకుంటే శేరిలింగంపల్లిలో 3.29 లక్షల ఓట్లు, ఎల్బీనగర్‌లో 2.7 లక్షలు, మహేశ్వరంలో 2.35 లక్షల ఓట్లు రద్దవడం గమనార్హం.

సొంతూళ్లలో ఓటును కొనసాగించేందుకు : ఈ ప్రాంతాలన్నీ పాత గ్రేటర్ హైదరాబాద్‌లోని శివారు నియోజకవర్గాలు. తెలంగాణలోని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి ఉద్యోగం కోసం వచ్చి స్థిరపడ్డ ఉద్యోగులు, కార్మికులు అక్కడ ఎక్కువ సంఖ్యలో ఉంటారు. ప్రధాన హైదరాబాద్? నగరంలోనూ సుమారుగా సగం మంది ఓటర్లు వారే ఉంటారు. ఈ నేపథ్యంలో అనేక మంది ఓటర్లు తమ సొంతూళ్లలో ఓటును కొనసాగించుకొనేందుకు ఇష్టపడ్డారు.ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగిచ్చిన వారి ఓట్లు ముసాయిదాలో ఉంటాయని, తిరిగివ్వని వారి ఓట్లు రద్దయినట్లే అని అధికారులు చెబుతున్నారు. అయితే సుమారు 20 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు ఇళ్లకు అందలేదు. ఓటరు సర్వే జరగుతున్న క్రమంలోనే బీఎల్?వోలు 100 శాతం ఎన్యూమరేషన్? పత్రాలను పంపిణీ చేసినట్లు ఆన్?లైన్?లో రికార్డు చేశారు. కాగా ప్రతి నియోజకవర్గంలోనూ వేల మందికి ఎన్యూమరేషన్? పత్రాలు అందలేదు. ఇదేంటని అడిగితే, 'మీ పత్రాలు కనిపించడం లేదు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి' అని ఉచిత సలహాలిచ్చారు. ఈ క్రమంలోనే బీఎల్?వోల నిర్లక్ష్యంతోనే చాలా మంది ఓట్లు గల్లంతయ్యే పరిస్థితి నెలకొంది.

# జాతీయ రహదారిపై చీకటి కూపం

- పసర చౌరస్తా ప్రమాదాలకు అడ్డా.
- ఫైడ్లైట్లు మొరాయించడంతో, రాత్రిపూట వాహనదారుల ప్రాణాలు గాలిలో.
- పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించాలి - గ్రామస్తుల ఆగ్రహం.






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-**

గోవిందరావుపేట మండలం పసర చౌరస్తాలోని జాతీయ రహదారి 163 పై నెలలుగా వీధి దీపాలు పనిచేయడం లేదు. నాలుగు వైపులా రహదారులు కలిసే ఈ చౌరస్తా రాత్రి సమయంలో చీకటి కూపంగా, ప్రమాదాలకు అడ్డాగా మారింది.ఫైడ్లైట్లు వెలుగకపోవడంతో రోడ్డు మొత్తం చీకటిమయంగా ఉంటోంది. దీంతో రాత్రివేళ రహదారిపై గేదెలు పడుకోవడం సర్వసాధారణమైంది. వెలుతురు లేక గుర్తించలేక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే ఇక్కడ పలు ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు.

**మంత్రులు, అధికారులు చూసినా చూడనట్లే...?**

ఈ రహదారి వెంట అధికారులు, మంత్రులు రోజూ వెళ్తూనే ఉంటారు. వస్తూనే చూస్తున్నారు. కానీ వెలుగులు లేని రహదారిని మాత్రం పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదాలు జరిగిన తర్వాతనైనా స్పందించే నాథుడు కరువయ్యాడని వారు ఆవేదన చెందుతున్నారు.

**పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించాలి**

వెంటనే పసర గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి చౌరస్తాలోని ఫైడ్లైట్లను మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.రోజూ వేలాది లారీ వాహనాలు, స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించే ఈ జాతీయ రహదారిపై వెంటనే వెలుగులు నింపి, ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఫసర గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com